## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్లను కొట్టి వేసే పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

### రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి



మాట్లాడుతున్న పైళ్ల ఆశయ్య

చౌటుప్పల్ : రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ల ఆశయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన రజక సంఘం మండల, మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశ్రమల్లో దుస్తులు శుభ్రం చేసే పనులు రజకులకే అప్పగించి ఉపాధి కల్పించాలన్నారు. సంక్షేమ పథకాలలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో శామకూర యాదయ్య, వెంకటేష్, దశరథ, యాదగిరి, బాలరాజు, నర్సింహ్మ, బాలకృష్ణ, అచ్చయ్య, సత్యం, స్వామి, లింగస్వామి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

### విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

రాజాపేట : ఎంబీబీఎస్ సీటు సాధించిన మండల కేంద్రానికి చెందిన పెంట రమేష్ కుమార్తె శ్రావణి, ఎక్కులదేవి బాలకృష్ణ కుమార్తె ప్రసన్న భారతిలను సోమవారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిన్న వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు ఆడెపు లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులు బిర్రు సదానందం, ఆడెపు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, ఆడెపు రాజు, గొట్టిపాముల సాయి కృష్ణ, బల్ల కృష్ణమూర్తి, గర్దాసు శ్రీశైలం, చుంచు నారాయణ, వెంకటేశం, పెంట రమేష్, స్వర్గం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

### హై లెవల్ వంతెన నిర్మించాలి

ఆలేరురూరల్ : కొలనుపాక వాగుపై హై లెవల్ వంతెన నిర్మించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు – కొలనుపాక మధ్యలో గల లో లెవల్ బ్రిడ్జిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని దేవసహాయం చర్చిలో సోమవారం యూనైటెడ్ చర్చి పాస్టర్ల ఫెలోషిప్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ చర్చి పాస్టర్ల అధ్యక్షుడిగా దేవసహాయం, గౌరవ సలహాదారుడిగా పాస్టర్ మందుల బాబురావు, గౌరవ అధ్యక్షుడిగా ఎస్ జాషువా, ఉపాధ్యక్షుడిగా డానియల్ , మోషే, ప్రధాన కార్యదర్శిగా నతానియల్, సహాయ కార్యదర్శిగా కోర్నేలీ , కోశాధికారి జాకుబ్ , సభ్యులుగా జోసఫ్, మార్క, సలహాదారులుగా బాబురావు, అబ్రహం, రమేష్,సుధీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చౌడబోయిన కనకయ్య, పోతు ప్రవీణ్, తెడ్డు ఆంజనేయులు, రవి పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలి

రామన్నపేట : ప్రజా సమస్యలపై పోరాడే వారినే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి కోరారు. సోమవారం రామన్నపేటలో జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, రచ్చ యాదగిరి, ఎర్ర రమేష్, కళ్లెం రామచంద్రం, వీరమల్ల ముత్తయ్య, భగవంతం పాల్గొన్నారు.

### కుల నిర్మూలనకు కేవీపీఎస్ పోరాటం

భువనగిరిటౌన్ : కుల నిర్మూలనకు కేవీపీఎస్ పోరాటం చేస్తుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ అన్నారు. సోమవార పట్టణ కేంద్రంలో కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆ సంఘం జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా దుబ్బా లింగం, అబ్దుల్లాపురం వెంకటేష్ పల్లెర్ల అంజయ్య, వనం రాజు, ఎండీ సలీం, బందెల ఎల్లయ్య తది తరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఎమ్మార్సీ భవనం

- పెచ్చులూడి ఇనుప చువ్వలు తేలిన స్లాబ్ పైకప్పు
- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది





శిథిలావస్థలో ఉన్న ఎమ్మార్సీ భవనం



పెచ్చులూడి ఇనుప చువ్వలు తేలిన భవనం లోపలి భాగం

బీబీనగర్ : మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో బిక్కుబిక్కుమంటూ ఎమ్మార్సీ సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది. కేంద్రానికి వచ్చే విద్యాధికారులు, ఉపాధ్యాయులు సైతం భయాందోళనకు గురవుతున్నారు.

**1999లో భవనం ప్రారంభం..**

మండల వనరుల విద్యా కేంద్రం భవనాన్ని జిల్లా విద్యా పథకం కింద 1998 సంవత్సరంలో నిర్మించారు. 1999 ఏప్రిల్ 20న అప్పటి హోంశాఖ మంత్రి మాధవరెడ్డి భవనాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి భవనం మరమ్మతులు నోచుకోకపోవడంతో భవనంలోని గదులు పూర్తిగా శిథిల దశకు చేరాయి. భవనం స్లాబ్ పెచ్చులూడి పడుతోంది. ఇనుప చువ్వలు ఎక్కడికక్కడ తేలడం, గోడలు నిమ్ము రావడంతో భవనం కూలే పరిస్థితి నెలకొంది. వర్షాలు పడినప్పుడు స్లాబ్ లీకేజీ అయి భవనంలో ఉండే పాఠ్య పుస్తకాలు, ఇతర రికార్డులు, ఫైల్స్, కంప్యూటర్స్ సైతం తడిసి పోతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ఎమ్మార్సీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా భవనం ఇరుకుగా ఉండడంతో అ విధులు నిర్వర్తించే సిబ్బంది, సమావేశాలకు, శిక్షణలకు వచ్చే ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడం లేదు. భవనం కప్పు నుంచి తరుచూ పెచ్చులూడుతున్నాయని దీంతో భయంగా ఉందని ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించేలా చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులు, సిబ్బంది కోరుతున్నారు.

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం**

మండల వనరుల విద్యా కేంద్రం భవనం శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం వుంది. చాలా ఏళ్ల నాటి భవనం కావడంతో స్లాబ్ నుంచి పెచ్చులూడుతున్నాయి. భవన మరమ్మతులకు నిధులు కేటాయించి పనులు జరిగేలా చూడాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను.

– సురేష్‌రెడ్డి, ఎంఈఓ, బీబీనగర్

## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలి



రాజాపేట : అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట : ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మండలంలోని రేణికుంట గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చల్లూరు గ్రామంలోని పల్లె దవఖానాను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట కార్యదర్శి వెంకటేశ్, వైద్య సిబ్బంది, పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి





వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామానికి సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ జైభీమ్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు సోమవారం తహసీసీల్దార్ అనితకు, ఎంపీడీఓ కార్యాలయ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. గత 60 సంవత్సరాలుగా పాముకుంట గ్రామానికి ఏ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించలేదని తెలిపారు. అధికారులు ఎస్సీ రిజర్వేషన్ కల్పించి ఎస్సీలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అంతకుముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జైభీమ్ అధ్యక్షుడు వెంకటపురం అశోక్, గ్రామస్తులు జంగ అంబేద్కర్, వెంకటాపురం ప్రకాశ్, గట్టగల్ల బాబూరావు, దుబ్బాసి రామచంద్రం, రమేష్, దానియన్, మల్లయ్య, ఎల్లయ్య, బాబూరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్నిస్థానాలలో గెలిచి బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు అవుతున్న ప్రజలకు ఇచ్చిన హామలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. గ్రామ స్థాయిలో బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశ్, ప్రధానకార్యదర్శులు చిల్వేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మన్, గునిగంటి మల్లేశ్, సుర్వి రవీందర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, సార బాలయ్యగౌడ్, అంజమ్మ, రాజేశ్వరీ, కల్యూరి శ్రీకాంత్, ఎండీ మక్బూల్ పాల్గొన్నారు. ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, పి. పూర్ణచందర్‌రాజు, బీసు ధనలక్ష్మి, దేవరపల్లి ప్రవీన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, నాయకులు కాలె మల్లేశం, బూడిద రాములు గౌడ్, మల్లెల పర్వతాలు, సోలిపురం అరుణ, యాస మహేందర్‌రెడ్డి, ఎండీ అజీమొద్దీన్, సుంచు నాగరాజు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి**

బీబీనగర్: బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. ఎన్నికలలో పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలన్నారు. గత 10ఏళ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, గాదె కవితనరేంధర్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అధ్యక్షతన వహించిన సమావేశంలో జిల్లా నాయకులు యాస

**బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయం**

మోటకొండూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని నల్లగొండ రంగారెడ్డి కార్పొరేషన్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్(నార్ముల్) మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, మాజీ జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, భైరోజు వెంకటాచారి, జెట్ట మహేశ్వర్, బాల్ద లింగం, దూదిపాల రవీందర్‌రెడ్డి, నాయిని రామచంద్రారెడ్డి, బీస కృష్ణం రాజు, చామకూర అమరేందర్‌రెడ్డి, పన్నాల నవీన్‌రెడ్డి, మల్గ సిద్దులు, దూదిపాల అరవింద్, ఎగ్గిడి కృష్ణ, జివిలికపల్లి వెంకటేష్, ఏనుగు నాగిరెడ్డి, ఏనుగు అంజిరెడ్డి ఉన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**

యాదగిరిగుట్ట: స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య, వంటేరు సురేష్‌రెడ్డి, గొట్టిపర్తి బాలరాజు, కవిడే మహేందర్ పాల్గొన్నారు.

## ‘స్థానిక’ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ శోభారాణి



ఆత్మకూరు(ఎం): మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి రమణి, ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ పి. ప్రభాకర్, ఎంపీఓ మాజిద్ పాల్గొన్నారు.

**ఎన్నికల నియమావళి పాటించాలి**

బీబీనగర్ : ఎన్నికల నియమావళి పాటించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ఎన్నికల నియమ నిబంధనలు, విధుల నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి హరికృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ సురేష్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి**

మోత్కూరు : ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.వీరారెడ్డి అన్నారు. సోమవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణపై రాత పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి డి.బాలాజీ, తహసిల్దార్ పి.జ్యోతి, ఎంఈవో టి.గోపాల్‌రెడ్డి, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : స్థానిక సంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పాటించాల్సిన నియమాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శంకరయ్య, జెడ్పీటీసీ రిటర్నింగ్ అధికారి నరసింహ, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీఓ ప్రేమలత , కార్యాలయ పర్యవేక్షకులు దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియామవళిని తప్పక పాటించాలన్నారు. నోటిఫికేషన్ నుంచి ఎన్నిక ప్రక్రియ ముగిసే వరకు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ రాములు, వ్యవసాయాధికారి ఎజాజ్ అలీఖాన్ పాల్గొన్నారు.

గుండాల : ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీవోలు, ఏపీవోల శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ ఎస్.హరికృష్ణ, ఎంపీడీవో చండీరాణి, ఎంపీవో సలీమ్, ఎంఈవో అగ్గిరాములు, మాస్టర్ ట్రైనర్ జంపాల రాజు, నరేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, తహసిల్దార్ వి. లావణ్య, ఎంపీడీఓ రాములు నాయక్, ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, సూపరిండెంట్ ఎలిమిటినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల నిర్వహణ అధికారులకు సోమవారం శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, హేమంత్ కుమార్, మహేష్ రెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్, సూపరిండెంట్ యశోద, శ్రావణ్, లోకేష్ కుమార్, ఫరూఖ్, నిర్మల, శ్రీనివాసాచార్యులు, జయంత్ తదితరులు ఉన్నారు.

బొమ్మలరామారం : స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలనిమండల నోడల్, జెడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. మండలంలోని మల్యాల రైతు వేదికలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జెడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్‌ల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిబంధనల ప్రకారం ఎన్నికల పక్రియ జరగాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, ఎంఈఓ రోజారాణి, సూపరింటెండెంట్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, దినేష్, రాజు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైందని డిప్యూటీ సీఈఓ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన జెడ్పీటీసీ, ఎంపీటీసీల ప్రిసైడింగ్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు ఇచ్చే ఫారాలు, నివేదికలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణరెడ్డి, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, ఎన్నిక శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, ఎం.తిరుపతి, ఆర్వోలు కరుణాకర్‌రెడ్డి, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నియామవళిని వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ నవీన్ కుమార్ ఎంపీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వలిగొండ : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ , రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, మాదవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



అభివాదం చేస్తున్న బీసీ సంఘాల ప్రతినిధులు

భువనగిరిటౌన్ : బీసీల 42 శాతం రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడం శుభపరిణామం అని, న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలో జరిగిన బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకుడు పిట్టల బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించిందన్నారు. కులగణన ప్రకారం 56 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగపరంగా 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందన్నారు. రిజర్వేషన్లపై ఈనెల 8న హైకోర్టులోనూ అనుకూలంగా తీర్పు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాటూరి బాలేశ్వర్, దాసరపు నరసింహ, శాలివాహన సంఘం కోడిమాముల కృష్ణ, చిన్నగారి బలరాం, విశ్వబ్రాహ్మణ నాయకులు దేవరకొండ నరసింహచారి, పద్మశాలి సంఘం శ్యామల రవీందర్, నరేష్, వడిచర్ల కృష్ణ, యాదగిరి యాదవ్, ఒర్రె నరసింహ, సిరికొండ శివకుమార్, ముదికొండ వెంకటేష్ గౌడ, సంఘం నుండి ఆర్జీపురం ఆంజనేయులు గౌడ్, నరేష్ పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

భువనగిరి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చీర్క సురేష్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జ్ క్యాసాని శ్రీనివాస్, అనిల్‌గౌడ్, మట్ట ఆంజనేయులుగౌడ్, కొత్తపల్లి చంద్రశేఖర్, దేవేందర్, నరేష్, మాణిక్యం రెడ్డి, పాల్గొన్నారు.

**బీజేపీ గెలుపునకు కృషి చేయాలి**

ఆలేరురూరల్ : బీజేపీ గెలుపునకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో బీజేపీ కార్యకర్తలతో ఏర్పాట చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, బోగ శ్రీనివాస్, శ్రీనివాస్, అమరేందర్, కుమ్మరిండ్ల లక్ష్మి, రాఘవేంద్ర, బైరి మహేందర్, రాజు, రవి, సురేష్, శంకర్, కృష్ణ, సందీప్, భాస్కర్, శ్రీకాంత్, స్వామి శివ పాల్గొన్నారు.

**బీజేపీ సత్తా చాటాలి**

వలిగొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చందా మహేందర్ గుప్తా అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేసి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల యాదిరెడ్డి, బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, కణతాల అశోక్ రెడ్డి, కందుల తానీషా, మందుల నాగరాజు, గంగదారి దయాకర్, కొత్త రాంచెంద్రమ్, లోడి లింగ స్వామి పాల్గొన్నారు.

## జస్టిస్‌పై జరిగిన దాడిపై ఖండన

భువనగిరిటౌన్ : సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ గవాయ్‌పై దాడికి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం రాత్రి భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, బండారు రవివర్ధన్, సిర్పంగా శివలింగం, దుబ్బా రామకృష్ణ, ఇటుకల దేవేందర్, సత్తయ్య ఉన్నారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



రామన్నపేట : నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : రీజినల్ రింగ్‌రోడ్డు భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య. మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హెచ్ఎండీఏ కార్యాలయం ఎదుట సోమవారం తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న బాధిత రైతులను, సీపీఎం నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, గొరిగె సోములు, మేడి గణేష్, గంటెపాక శివ, గుండాల నరేష్, శానగొండ రామచంద్రం, మునుకుంట్ల లెనిన్, కూనూరు మల్లేష్, గుండాల ప్రసాద్, బావండ్లపల్లి సత్యం, గుణగంటి మల్లేశం, నాగటి లక్ష్మన్, తాడూరి కృష్ణ, భిక్షం, నరేష్, కొమ్ము నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

**ముందస్తు అరెస్టులు..**

భువనగిరి : రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ కార్యాలయం ఎదుట సోమవారం తలపెట్టిన ధర్నాకు తరలివెళ్లకుండా పలువురు రైతులు, నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశా రు. రాయగిరి గ్రామానికి చెందిన భూ నిర్వాసితుడు పల్లెర్ల యాదగిరిని హౌస్ అరెస్టు చేశారు. ఆవుశెట్టి పాండు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

చౌటుప్పల్ రూరల్: హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ కార్యాలయం ఎదుట సోమవారం రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులు చేపట్టిన ధర్నాకు తరలివెళ్లకుండా మండలంలోని మందోళ్లగూడెం, సింగరాయచెర్వు, కుంట్లగూడెం, నేలపట్ల గ్రామాలకు చెందిన పలువురు సీపీఎం నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూర్గ కృష్ణారెడ్డి, సీపీఎం నాయకులు పాల్గొన్నారు .

సంస్థాన్ నారాయణపురం: హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ కార్యాలయం ఎదుట రీజనల్ రింగ్ రోడ్డు బాధితులు తలపెట్టిన ధర్నాకు తరలివెళ్తున్న పలువురు రైతులు, నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

గుండాల : రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం హైదరాబాద్‌లో హెచ్ఎండీఏ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు వెళ్తున్న రైతులను, సీపీఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం తగదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట ఆ పార్టీ మండల కార్యదర్శి సత్యనారాయణ, బత్తిని భిక్షం, ఎండీ ఖలీల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి

భువనగిరిటౌన్ : బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పోటీ చేస్తుందన్నారు. అనంతరం ఆ పార్టీ భువనగిరి నియోజకవర్గ అధ్యక్షుడిగా బండారు జహంగీర్, తుర్కపల్లి మండల అధ్యక్షుడిగా సత్తయ్య, బొమ్మలరామారం మండల అధ్యక్ష డిగా బంగారు బాబును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బట్టు రాంచంద్రయ్య, జిల్లా ఇంచార్జీ బసాని మహేందర్, కార్యదర్శి రాపోలు నర్సిరెడ్డి, మహేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

బీబీనగర్: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసుల అంజనేయులుగౌడ్ సోమవారం పలువురు నాయకులతో కలిసి హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీబీనగర్ సర్పంచ్ టికెట్‌ను తనకు కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## వాహనాల తనిఖీ

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి శివా రులో సోమవారం ఎస్.ఐ తక్యూద్దీన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రజలు ఎన్నికలు నియమావళిని పాటించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.